అయినవిల్లి లంకలో మొసళ్ల సంచారం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి లంకలో ఇటుక బట్టీల కోసం తవ్విన మట్టి గుంటలలో రెండు మొసళ్ల సంచరిస్తున్నట్లు రైతులు తెలిపారు. దీంతో పనులు వెళ్లే రైతులు, కూలీలు ఆందోళన చెందుతున్నారు. మొసళ్ల సమాచారం ఫారెస్ట్ అధికారులకు సంబంధిత అధికారులకు తెలియజేయడంతో శనివారం ఫారెస్ట్ సిబ్బంది మొసళ్ల సంచరిస్తున్న స్థలానికి చేరుకున్నారు. రైతులతో మాట్లాడి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వరదల కారణంగా కొట్టుకు వచ్చినట్లు పేర్కొన్నారు. నీటి గుంటలలో నీరు తగ్గిన వెంటనే మొసళ్లను బంధించి వేరే ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ సిబ్బంది తెలిపారు.



సంచరిస్తున్న మొసలి

జోరుగా ఊలు దుస్తుల అమ్మకాలు

- నాణ్యత, సైజును బట్టి ధరలు
- రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రత

ప్రజాశక్తి - రాజోలు

చలికాలంలో ఉన్ని దుస్తులు వెచ్చని నేస్తాలుగా చలి నుంచి రక్షణనిస్తాయి. రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత నుంచి కాపాడుకునేందుకు జిల్లా ప్రజలు స్వెటర్లు కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడి ప్రజల అవసరాలను గుర్తించి రాజస్థాన్, మధ్యప్రదేశ్ వాసులు కోనసీమజిల్లా కేంద్రం అమలాపురంతో పాటు ఎన్‌హెచ్ 216 రోడ్డుకు ఇరువైపులా షెడ్లు వేసి ప్రత్యేకంగా దుకాణాలు ఏర్పాటుచేశారు. ఈ దుకాణాల్లో రంగురంగుల ఉలెన్ స్వెటర్లు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. నేపాల్, పంజాబ్, టిబెట్, తదితర ప్రాంతాల నుంచి తెప్పించిన ఈ స్వెటర్లకు డిమాండ్ పెరుగుతున్నది. నేడు ఉన్ని వస్త్రాలువివిధ రకాల్లో ఆకర్షణీయమైన డిజైన్లలో లభిస్తున్నాయి.

అందుబాటులో అనేక రకాలు

చలితో పాటు వర్షానికి కూడా తట్టుకునేలా టూ ఇన్ వన్ రకాలు అందుబాటులో ఉన్నాయి. స్వెటర్లు, జర్కిన్లు, శాలువాలు, మంకీ టోపీలు ఇలా అనేక రకాలైన ఉన్ని దుస్తులు అందుబాటులో ఉన్నాయి. చిన్నారులను ఆకర్షించేలా పలు చోటా భీమ్, లిటిల్ సింగం, తదితర రకాల జంతువుల బొమ్మలతో కూడిన స్వెటర్లు లభిస్తున్నాయి. మహిళలు, వృద్ధులకు యువతకు అనుకూలమైన బటన్, జిప్, బనియన్ టైప్ రకాలు వివిధ రంగుల్లో అమ్మకానికి పెట్టారు. వీటి ధర రూ.150 నుంచి రూ.300 వరకు నాణ్యత, సైజను బట్టి ధరలు ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

ప్రతీ ఒక్కరికీ..

ఇప్పుడే పుట్టిన శిశువు నుంచి మొదలుకుని వృద్ధుల వరకూ ప్రతిఒక్కరికీ స్వెటర్లు అందుబాటులో ఉన్నాయి. స్త్రీ, పురుషులకు వేర్వేరు డిజైన్లలో లభిస్తుండటం విశేషం. తల మొదలు కాళ్ల వరకు చలి నుంచి కాపాడుకునేందుకు ప్రజలు వివిధ రకాల దుస్తులను ధరిస్తుంటారు. చేతులకు గ్లౌజులు, మొదలుకుని చిన్నపిల్లల కాళ్లకు సాక్సుల వరకు అన్ని లభ్యమవుతున్నాయి. మంకీక్యాప్‌లు, మఫ్లర్లు, అందమైన డిజైన్లలో జర్కిన్లు, విక్రయిస్తున్నారు. రూ.200 మొదలుకుని రూ.2వేల వరకు వివిధ ధరల్లో వివిధ రకాల ఉన్ని దుస్తులు పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు.

జాగ్రత్తలు పాటిస్తే మన్నిక

చలికాలంలో ఉన్ని దుస్తులు ఎంతో ఉపకరిస్తాయి. మరి వాటిని ఉతికేటప్పుడు మామూలు దుస్తుల్లా కాకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఎట్టి పరిస్థితుల్లో వాషింగ్ మెషన్‌లో వేయకూడదు. ప్రతి రోజు స్వెటర్లను ఉపయోగిస్తుంటారు. కాబట్టి ఎక్కువ మురికి వాటిపై పేరుకుపోతోంది. అందుకే ప్రతి రెండు రోజులకోసారి ఉతకడం మేలు. వాటిపై మరకలు పడ్డప్పుడు డ్రైక్లీనింగ్ చేయించుకోవాలి. పెద్ద మరక కాకుంటే చేతితో శుభ్రం చేసుకోవాచ్చు. ఉన్ని వస్త్రాలను తీగలపై ఆరేయకూడదు. అలా చేస్తే అవి సాగి పోయే అవకాశం ఉంది. ఎక్కువ ఎండ తగలకుండా చూడాలి.

ధరలు ఇలా..

వ్యాపారులు మద్రాస్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి తెచ్చి పట్టణంలోని అంబాజీ, బస్‌డిపో తదితర చౌరస్తాల్లో, రోడ్ల పక్కల తాత్కాలికంగా వేసిన షెడ్లలో విక్రయిస్తున్నారు. అదే పట్టణంలోని బిజార్, మహాత్మ, ఎంఆర్‌పిఎస్ చౌరస్తాల్లోని పలు దుకాణాల్లో లభ్యమవుతున్నాయి. షాపుల్లో కంటే ధరలు తక్కువగా ఉండటంతో రోడ్డు పక్కన వెలసిన దుకాణాల్లో కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. స్వెటర్లు చిన్న పిల్లకు రూ.250, రూ.500, రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆకారాలు, మన్నికలను బట్టి ధరలు ఉన్నాయి.

రాజోలు మండలం తాటిపాక లో రహదారి పక్కన ఉన్న వస్త్రాల విక్రయం

ప్రభుత్వ విధానాలతో విద్యాభివృద్ధికి విఘాతం

ఎంఎల్‌సి గోపిమూర్తి

ప్రజాశక్తి - మామిడికుదురు

విద్యారంగం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు విద్యాభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నాయని ఉభయ గోదావరి జిల్లాల ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి పేర్కొన్నారు. మామిడికుదురు హై స్కూల్ నందు జరిగిన మండల యు టి ఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రాయడాన్ని రద్దు చేయాలని, బోధనేతర పనులు, ఆన్‌లైన్ పనులను విపరీతంగా పెడుతూ ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. విద్యారంగాన్ని ప్రయివేటీకరణ చేస్తోందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. అనేక పథకాలు ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఈ విధానాలను ఉపా ధ్యాయులు సంఘటితంగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శులు ఎ. కాశీ విశ్వేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు, టి.విజ య్యకృష్ణ, మామిడికుదురు, నగరం, లూటు కుర్రు, కరవాక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, సోమేశ్వరరావు, నాగ ప్రసాద్, హరినాథ్, మలికిపురం, రాజోలు, పి.గన్నవరం, అల్లవరం మండల నుంచి ప్రధాన బాధ్యులు హాజరయ్యారు. మండల శాఖ అధ్యక్షులు జి.నాగేంద్రప్రసాద్ అధ్యక్షు లుగా జిల్లా కోశాధికారి సిహెచ్.కేశవరావు సమన్వ యకర్తగా వ్యవహరించారు. అనంతరం మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపి మూర్తి

మామిడికుదురు మండల శాఖ నూతన కార్యవర్గం

మండల యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులుగా కెవివి.సత్య నారాయణ మూర్తి, అధ్యక్షునిగా జి.నాగేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎంఎస్.వెంకటేశ్వరరావు, ఉపా ధ్యక్షులు గొల్లా మొహిద్దీన్, ఎవి.శ్యామలావతి, కోశాధికారిగా ఆర్.శ్రీనివాసరావు, కార్యదర్శులుగా పి.కనకదుర్గారావు, ఎ.సత్తిబాబు(పత్తి), బి.నాగలక్ష్మి, ఎం.సత్యనారాయణ, టిఆర్‌కె.గణపతి, బి.రామకృష్ణ, బి.సత్యకృష్ణ, పిఎన్‌వివి.సత్యబాబు, ఎస్.శ్రీనివాస రావు, అలిబేగ్, సత్యనారాయణ (ఆడిటర్), జిల్లా కౌన్సి లర్లు 9 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా బివిసి అక్షర్ స్కూల్లో క్రీడోత్సవం

ప్రజాశక్తి - అల్లవరం

అల్లవరంలోని బివిసి అక్షర్ ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం వార్షిక క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా నేషనల్ బాస్కెట్ బాల్ కోచ్ విఆర్.రుద్ర, బ్యాడ్మింటన్ ప్లేయర్ ఆకుల సునీల్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక ధృఢత్వానికి మాత్రమే కాక, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. వారం రోజులుగా పాఠశా లలో వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. ముగింపు వేడుకలో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిసూ పాల్గొన్న ప్రతి విద్యార్థికీ ప్రత్యేక ప్రశంసా పత్రాలు అందజేశారు. బివిసి గ్రూప్ ఛైర్మన్ బోనం కృష్ణ సతీష్, ఎండి బోనం విజయలక్ష్మి పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. చదువుతో పాటూ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఆవ శ్యకతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు క్రమశిక్షణతో, ఉత్సాహంగా చేసిన మార్చ్ పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడలతో పాటు విద్యార్థుల ప్రతిభను చాటే సాంస్కృతిక ప్రదర్శనలు కూడా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ప్రముఖులు, కలెక్టర్ సతీమణి, పలువురు ప్రముఖ డాక్టర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ అందిస్తున్న ప్రముఖులు

వ్యవసాయానికి ప్రభుత్వ ప్రాధాన్యత

ప్రజాశక్తి - రావులపాలెం

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. శనివారం స్థానిక కాపు కళ్యాణ మండపం వద్ద జరిగిన కొత్తపేట వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నాడు. ముఖ్యఅతిథులుగా శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, బిసి కార్పొరేషన్ ఫైనాన్స్ ఛైర్‌పర్సన్ రెడ్డి అనంత కుమారి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ హాజరయ్యారు. ముందుగా జ్యోతి వెలిగించి కొత్తపేట ఆత్మ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన జక్కంపూడి సీతారామకృష్ణ బాలాజీ, జిల్లా రైతు సలహా కమిటీ సభ్యునిగా నియమితులైన కుదపా కృష్ణమూర్తి, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ ఎమ్ వెంకటరామారావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కెవి సత్యనారాయణ రెడ్డి, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిలువూరి సతీష్ రాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, నాయకులు

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జవహర్ నవోదయ పరీక్ష పటిష్ట భద్రత ఏర్పాట్ల మధ్య శనివారం ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు డిఇఓపి.నాగేశ్వర రావు తెలిపారు. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తం గా15 పరీక్ష కేంద్రాలలో 3046 విద్యార్థులకు గాను 2645 మంది హాజరు కాగా, 401 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలను డిఇఒ నాగేశ్వరరావు, డిసిఇబి సెక్రటరీ హనుమంతరావు సందర్శి ంచి పరిశీలిం చారు.**రాజోలు:** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా నిర్వహించిన జవహర్ నవోదయ పరీక్ష ప్రవేశ ప్రశాంతంగా ముగిసిందని ఎంఇఒ మనోహరం తెలిపారు.

యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అన్నారు. శనివారం ఆలయానికి వేకువ జాము నుండి యాత్రికులు పోటెత్తారు . రాత్రి 9 గంటల వరకూ యాత్రికుల రద్దీ కొనసాగింది. వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి తన సిబ్బందితో పర్యవేక్షించి యాత్రికులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్యూ లైన్ పరిశీలించారు. అన్నదాన నిర్వహిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. 60 వేల పైబడి స్వామివారిని దర్శించుకున్నారు.

కార్టూ'నిజం'

మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి కన్నుమూత

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి(85) శనివారం ఉదయం ఢిల్లీలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన భౌతిక కాయాన్ని ఢిల్లీ నుంచి అమలాపురం తీసుకు వస్తున్నారు. ఆయన స్వగ్రామం అయినవిల్లి మం డలం విలస గ్రామంలో ఆదివారం భౌతిక కాయాన్ని ప్రజల సదర్శనం నిమిత్తం ఉంచుతారు. ఈయన 1940 సెప్టెంబర్ 11న విలస గ్రామంలో జన్మిం చారు. కోనసీమ భానోజీ రామర్స్ కాలేజీలో విద్యా భ్యాసం చేశారు. ఆంధ్రా, నాగ్‌పూర్ యూనివర్సిటీల లో ఉన్నత విద్య అభ్యసించారు. భారత జాతీయ కాం గ్రెస్ పార్టీ తరపున కీలకనేతగా వ్యవహ రించారు. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎంపీగా గెలుపొందారు. షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమ కమిటీ కన్వీనర్‌గా ఎఐసిసి జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిం చారు.

కృష్ణమూర్తి మృతికి సిపిఎం సంతాపం

కుసుమ కృష్ణమూర్తి మృతికి సిపిఎం జిల్లా కమిటీ శనివారం ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలిపింది. కృష్ణమూర్తి పేదల సంక్షేమానికి ఎనలేవి సేవలు అందించారని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు.

సంతాపం తెలిపిన బుచ్చి మహేశ్వరరావు

ఉప్పలగుప్తం: కుసుమ కృష్ణమూర్తి మృతికి గోపవరానికి చెందిన మాజీ ఎంపీ ఎజెవి బుచ్చి మహేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడు తూ కృష్ణమూర్తి మృతి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. **ముమ్మిడివరం:** గొప్ప పార్లమెంటేరియన్, 'దళిత వేదం' రచయిత కుసుమ కృష్ణమూర్తి మృతి తీరని లోటు అని రాజ్యాంగ పరి రక్షణ వేదిక పేర్కొంది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో శనివారం శరత్ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ వేదిక అత్యవసర సమావేశం జరిగింది. కార్యక్రమంలో టి.దుర్గ బాబు, కె.చినబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుసుమ కృష్ణమూర్తి (ఫైల్)

ఉత్సాహంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం ముచ్చిమిల్లిలో ఉన్న ఎబిసి మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు శనివారం విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పోటీలలో విద్యార్థుల తల్లులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి మాట్లాడుతూ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని రమాదేవి పేర్కొన్నారు. కార్యక్రమంలో మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మాట్లాడుతూ విద్యార్థుల తల్లులకు గేమ్స్ నిర్వహించడం అభినందన నీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ ప్రైమరీ స్కూల్ స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీమోహన్ అన్నారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా శనివారం కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి డిఎస్‌పి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ.రుద్రరాజు భీమరాజు, ఎస్ఐ చైతన్యకుమార్, నగరం ఎఎంసి ఛైర్మన్ పెనమాల లక్ష్మి, మామిడికుదురు సొసైటీ ఛైర్‌పర్సన్ ఈలి శ్రీనివాసరావు, బాల బాలాజీ దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్త మొల్లేలేటి లక్ష్మీనారాయణ, ఎంపిటిసి సీతామహాలక్ష్మి, వర్జినేని రాము తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో 'జోయాలుకాస్' ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

జోయాలుకాస్ జ్యుయలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

జోయాలుకాస్ వారు అమలాపురంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కమ్ సేల్ లో అన్ని రకాల ఆభరణాలపై మేకింగ్ చార్జీలపై 30 శాతం భారీ తగ్గింపు ఇస్తున్నారు. స్థానిక గ్రాండ్ పార్క్ హోటల్లో ఏర్పాటు చేసిన జోయాలుకాస్ జ్యుయలరీ ఎగ్జిబిషన్, సేల్‌ను ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ స్టోర్ మేనేజర్ జియో సెబాస్టియన్ మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కమ్, సేల్ లో అన్ని రకాల ఆభరణాలపై మేకింగ్ చార్జీలపై 30 శాతం భారీ తగ్గింపు ఇస్తున్నామని అన్నారు. ఈ నెల 13, 14 , 15 తేదీలలో 3 రోజులు పాటు ఈ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు తెలిపారు. మూడు రోజుల పాటూ బంగారు ఆభరణాలు ప్రదర్శన ఉంటుందని ఎక్కడ దొరకని అరుదైన డిజైన్లు ఇక్కడ లభిస్తాయని అన్నారు. అమలాపురం స్థానిక వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన వివిధ రకాల బంగారు ఆభరణాలు మహిళలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పినపళ్ల గ్రామ సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

పినపళ్ల గ్రామంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంఎల్ఎ స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు వంక అన్నవరం, వల్లూరి వెంకట్రావు, ఎంపిటిసి పెద్దిరెడ్డి పట్టాభి రామన్న, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. పాశర్లపూడి హైస్కూల్ కి చెందిన 8వ తరగతి విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం ఆర్‌విఎస్.రమాదేవి ఆధ్వర్యంలో వరి కోత తదితర విషయాలు ప్రత్యక్షంగా వివరించారు. జీవ క్షేత్ర ఉపాధ్యాయుడు సూరు మేను శ్రీనివాసరావు మాట్లాడుతూ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష చాలా అనుభవాలు కలిగించడం ద్వారా పాఠాలు మరింతగా అధ్యయనం చేసి అవగాహన పెంపొందించుకుంటారన్నారు.

మండల పరిషత్ తీర్మానాలను ప్రభుత్వం గౌరవించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండల పరిషత్ తీర్మానాలను గౌరవించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని ఎంపి సుభాష్ చంద్రబోస్ అన్నారు. రామచంద్రపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన జరిగింది. నియోజకవర్గం కాకినాడ జిల్లాలో కలపాలని గత మండల పరిషత్ సమావేశంలో తీర్మానించినప్పటికీ ఫలితం లేదని ప్రజా ప్రతినిధులు ఎంపిటిసి సభ్యులు మండల సమావేశం నుంచి వాకౌట్ చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ తీర్మానాలు ఆమోదించక పోయినప్పటికీ స్థానిక మంత్రి విషయాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్లి, డివిజన్ కార్యాలయం, డిఎస్‌పి కార్యాలయాలు తరలిపోకుండా సిఎంకు స్థానిక మంత్రి సుభాష్ వివరించటం మంచి పరిణామన్నారు. సభ్యులంతా తిరిగి సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాకౌట్ చేసిన వారు అనంతరం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆర్‌డిఒ, డిఎస్‌పి కార్యాలయాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలను యథావిధిగా కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సమావేశంలో అధికారుల, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తపాలా జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - మండపేట

తక్కువ ప్రీమియం అధిక బోనస్ అందించే తపాలా జీవిత బీమాతో అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజమండ్రి డివిజన్ ఎఎస్‌పి సిహెచ్.రాజేష్ అన్నారు. శనివారం మండపేట పోస్ట్ మాస్టర్ ఎంవి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తపాలా జీవిత బీమా, సేవింగ్స్ ఖాతాల ప్రత్యేక క్యాంపెయిన్, రివ్యూ సమావేశ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 తేదీ నుంచి 20 తేదీ వరకు జరిగే తపాలా జీవిత బీమా మెగా డ్రైవ్‌లో అత్యధికంగా పాలసీలు సేకరించాలని కోరారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎబిసి గ్యాస్ కంపెనీ అధినేత సిహెచ్.వీర్రాజు చౌదరి మాట్లాడుతూ పోస్టల్ ద్వారా ప్రమాద బీమా పాలసీలు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. పోస్టల్ ద్వారా ప్రమాద బీమా తీసుకుని తణుకు దుర్గాబాబు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. మృతుడు భార్య కామేశ్వరికి రూ.10 లక్షల బీమా చెక్కును వీర్రాజు చౌదరి, అధికారులు అందజేశారు. కార్యక్రమం లో రామచంద్రాపురం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ పి.కామేశ్వరరావు, రాజమండ్రి ఇన్‌స్పెక్టర్ వి.వంశీకృష్ణ, ఎస్ఎంకె .కిషోర్, ఐపిబిపి మేనేజర్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితునికి రూ. 10 వేల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

చోడవరం గ్రామంలో అగ్ని ప్రమాద బాధితుడిని సత్యం వాసంశెట్టి పౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం శనివారం పరామర్శించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు బాధితులకు రూ.10 వేల సాయం, నిత్యావసర సరుకులు అందించారు. చోడవరానికి చెందిన కొమ్ము ఇమ్మానియేలుకు చెందిన స్థలంలో 3 పశువులు, ఐదు ఎకరాల గడ్డివామి ఉన్నాయి. శుక్రవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరగడంతో పశువుల పాక, గడ్డివామి, సమీపంలో ఉన్న పువ్వల లోవరాజు అనే వ్యక్తి మోటార్ సైకిల్ దగ్ధమయ్యాయి. పశువులకు ఉచిత వైద్యం అందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామనివాసంశెట్టి సత్యం హామీ ఇచ్చారు. మినీ గోకులం మంజూరుకు సహకరిస్తానన్నా రు. అలాగే బాధితునికి చోడవరం విఆర్ఒ పంపన విష్ణుమూర్తి రూ.1000 సాయం అందించారు. ప్రమాద దాటికి పక్కన ఉన్న ఇంటికి నష్టం వాటిల్లగా మాజీ సర్పంచ్ బిక్కిన వెంకటేశ్వరరావు రూ.2 వేలు సాయం చేశారు. కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, , నీటి సంఘం అధ్య క్షులు బిక్కిన జగన్నాథ చౌదరి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పదో తరగతి విద్యార్థిని మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థిని నల్లమిల్లి సిరి (15) అనారోగ్య కారణంగా శనివారం తరగతిలోనే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. పసలపూడి గ్రామానికి చెందిన విద్యార్థి నల్లమిల్లి సిరి పట్టణంలోని వివేకానంద స్కూల్లో పదో తరగతి చదువుతోంది. ఉదయం తరగతిలో పాఠాలు వింటూ ఒక్కసారిగా బెంచ్ మీద నుంచి నేలపై పడిపోయింది. వెంటనే పాఠశాల యాజమాన్యం విద్యార్థినిని పట్టణంలోని ఒక ప్రయివేటు ఆస్పత్రికి తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి చెందింది. స్థానిక వైద్యులు దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. బ్రెయిన్ డెడ్‌తో విద్యార్థిని మృతి చెందినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించి రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్కూల్ సమయంలోనే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని, వెంటనే పాఠశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థినిని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారని తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని మృతికి పాఠశాల యాజమాన్యం సంతాపం తెలిపింది. విద్యార్థిని మృతికి సంతాపంగా పాఠశాలలను సోమవారం మూసివేస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.

విద్యార్థిని మృతదేహం

విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు ఏరియా ఆసుపత్రికి చేరుకుని విద్యార్థిని మృతదేహాన్ని సందర్శించి, విద్యార్థిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన పదవ తరగతి విద్యార్థిని నల్లమిల్లి సిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిద్ధు డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసుకు మాతృ వియోగం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సరాగుల జ్యోతి బసు మాతృమూర్తి వీరమ్మ (85) శనివారం ర్యాలి గ్రామంలో ఆమె స్వగృహం వద్ద మరణించారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడు తూ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. శనివారం ఇంటిదగ్గర ఆమె తుది శ్వాస విడిచారు. జ్యోతిబసు, కుటుంబ సభ్యులను ఎంఎల్‌సి బి.గోపిమూర్తి పరామర్శించారు. జ్యోతిబసుకు యుటిఎఫ్ ఆత్రేయపురం మండలశాఖ ప్రగాఢ సానుభూతి తెలియజేసింది.

జ్యోతిబసును పరామర్శిస్తున్న ఎంఎల్‌సి గోపిమూర్తి

రామకృష్ణకు వైసిపి కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు పరామర్శ

ప్రజాశక్తి - అయినవిల్లి

శానపల్లిలంక గరువు గ్రామంలో గుండుమోగుల సత్య గౌరి ఇటీవల మరణించారు. ఆమె కుమారుడు గుండుమోగుల రామకృష్ణ, కుటుంబసభ్యులను శనివారం వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు పరామర్శించారు. సత్యగౌరి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. రామకృష్ణను పరామర్శించిన వారిలో యళ్ల నాగేశ్వరరావు, పచ్చిమాల సుబ్బారావు, పితాని వెంకటేశ్వరరావు, పచ్చిమాల శ్రీనివాసరావు, పలివేల సత్యనారాయణ ఉన్నారు.

నేరాలు ఘోరాలు

కోడిపందేల శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ఉచ్చిలి గ్రామ శివారు గౌతమి గోదావరి ఏటిగట్టు దిగువున శనివారం కోడి పందేల శిబిరంపై రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో దాడి చేసి 40 కోడిపుంజులతో పాటు రూ.6 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కోడి పందేలు నిర్వహిస్తున్న 10 మందిని అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 37 మందికి జరిమానా

ప్రజాశక్తి - జగ్గంపేట

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 37 మందిపై కేసు నమోదు చేసి శనివారం కోర్టుకు హాజరుపర్చగా జరిమానా విధించినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు 16 మందిపై, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునందన్‌రావు 18 మందిపై, కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్ ముగ్గురిపై కేసు నమోదు చేశారన్నారు. ఈ 18 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించారని అన్నారు. మిగిలిన 19 మందికి మూడు రోజులపాటు జైలు శిక్ష విధించగా వారిని పెద్దాపురం సబ్ జైలుకు తరలించామన్నారు.

తాబేళ్ల సంరక్షణ కోసం వేట నిషేధం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆలీవ్ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణ కోసం డిసెంబర్ నుంచి మే 2026 వరకు వేట నిషేధాన్ని విధించినట్లు ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్. వరప్రసాద్ తెలిపారు. శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిషేధ సమయంలో వేట సాగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేట చేసే బోట్లు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్‌బిఒ కె.మహేష్ మడ అడవుల విశిష్టత, వన్యప్రాణుల సంరక్షణ, సముద్ర తాబేళ్ళ, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఒ సిహెచ్.ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన దేవస్థానం ఇఒ

ప్రజాశక్తి - జగ్గంపేట

అన్నవరం దేవస్థానం ఇఒ వి.త్రినాథరావు ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన కు శేషవస్త్రం కప్పి, ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట సిసి మోహన్ ఉన్నారు.

కదం తొక్కిన కార్మిక లోకం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మిక లోకం కదం తొక్కింది. సహకార సంఘాల జెఎసి పిలుపుతో ఉద్యోగులు సిబ్బంది చేపట్టిన ఆందోళనలు మిన్నంటిన విషయం విధితమే. ఉద్యోగ భద్రత, జివో నెం.36 అమలు, సొసైటీలలో లాభ నష్టాలతో సంబంధం లేకుండా సిబ్బంది వేతనాలు తదితర సమస్యలతో ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమాలను విజయవంతం అయ్యాయి. అదే విధంగా అంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట చేపట్టిన నిరసనలు మిన్నంటాయి. కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అయితే అధికారం చేపట్టి 18 నెలలు గడిచినా ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు నిరసన రూపంలో ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు. లేబర్ కోడ్‌లకు అనుగుణంగానినిగంటలు మార్పుతో కార్మిక లోకం మరింత భగ్గుమంటోంది. ఈ నేపథ్యంలో విశాఖ పట్నంలో జనవరి 4న జరగనోయే సిఐటియు అఖిల భారత మహాసభలపై సర్వత్రా చర్చ ప్రారంభమైంది. భవిష్యత్తు పోరాటాలకు కార్య చరణపై ఉద్యోగులు, కార్మికులలో ఆశాభావం వ్యక్తమ వుతోంది. ఈ నేపథ్యంలో సంఘాల వారీగా సమాయత్తం అవుతున్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరంలో నిర్వహించిన రెడ్‌మార్చ్ విజయవంతం కావటంతో అధికార పార్టీ ముఖ్యనాయకులలోనూ చర్చ మొదలైంది.

అందరి చూపు ఎన్నికల వైపే

రాజమహేంద్రవరం నగర కార్పొరేషన్ ఎన్నికపై సర్వత్రా చర్చమొదలైంది. గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం తేదీలను ఖరారు చేసిన విషయం విధితమే. అయితే ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల దిశగా అడుగులు పడుతున్నాయి. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణకు సాంకేతిక కారణాలు సాకుగా చూపిస్తూ గత వైసిపి పాలకులు వాయిదా వేశారు. అయితే ఇంటర్మీడియెట్ ఫలితాల్లో గత రెండేళ్లుగా జిల్లా పూర్తిగా ... ప్రస్తుత నగరాన్ని పుష్కరాలకు ముస్తాబు చేయాల్సి ఉంది. నగరంలోరహదారుల విస్తరణతోపాటు, యాత్రికులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించే దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అయితే ఇప్పటికే బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. ఈ సమస్యను చక్కదిద్దేందుకు నూతన పాలనా యంత్రాంగం ఏర్పాటైతే కొంత ఊరట లభించే అవకాశం ఉందని ప్రజలు ఆశిస్తున్నారు. నగర ప్రజల ఆకాంక్షలకు పరిగణలోకి తీసుకోవాలని, పుష్కరాల నిర్వహణను సమర్థవంతంగా చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది.

విద్యార్థులలో పరీక్షల ఫియర్

విద్యార్థులలో పరీక్షల ఫియర్ మొదలైంది.పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తు న్నారు.పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం విధితమే. పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో గత రెండేళ్లుగా జిల్లా పూర్తిగా వెనుకబడిన విషయం విధితమే. గత పరిస్థితుల నుంచి పాఠాలను తీసుకుని ఈ సారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆందోళనలు స్క్రబ్ టైఫస్

స్క్రబ్ టైఫస్ ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే కాకినాడలో పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. తాజాగా తూర్పుగోదావరి జిల్లాలోనూ 4 కేసులు వెలుగు లోకి వచ్చాయి. అయితే వైద్య ఆరోగ్యశాఖ అధికార యం త్రాంగం ఐసోలేషన్‌లో ఉంచి వైద్య సేవలందిస్తోంది. అయితే రక్త పరీక్షల నిర్వహణలో ఆలస్యమవుతోందనే ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ఉన్నతాధికారులు చొరవ చూపించాలి. స్క్రబ్ టైఫస్ అనుమానితులకు త్వరితగతిన రక్త పరీక్షలు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాల్సి ఉంది.

ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు యుటిఎఫ్ నాయకులు తదితరులు అభినందన

యుటిఎఫ్ పట్టణ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలో యుటిఎఫ్ హోమ్ నందు శనివారం పట్టణ శాఖ నూతన కౌన్సిల్ సమావేశం బివిఎన్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో గత సంవత్సరకాలం సంఘం తరపున ఉపాధ్యాయులకు చేసినటువంటి సేవలు, కార్యక్రమాలపై చర్చించారు.కార్యక్రమంలో పట్టణ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించి, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుటిఎఫ్ పట్టణ అధ్యక్షులుగా ఎ.సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.గంగరాజు, అసోసియేట్ అధ్యక్షులుగా పి.రాజేశ్వరరావు, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా ఎస్.పద్మావతి, ఆర్థిక కార్యదర్శిగా కె.వరహేశ్వరరావు ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా బికె.అన్నపూర్ణ, ఎం.సుజాత, ఎన్.వి.రమణ ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీచర్ ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి హాజరయ్యారు. ప్రభుత్వ విద్యారంగంలో చేపడుతున్నటువంటి నూతన సంస్కరణలు వాటి విధివిధానాలు, వాటి ద్వారా విద్యారంగంలో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యల గురించి వివరించారు. ప్రభుత్వం ఉద్యోగులకు 12వ పిఆర్‌సి కమిషన్ నియమించి ఐఆర్ ప్రకటించాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఉపాధ్యాయులను యాప్‌ల బారి నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జివి.రమణ, పట్టణ సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శిఆర్.శ్రీనివాసరావు, పి.చంద్రరావు, మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటరాయుడుకు వైసిపి నేతల అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా పెదపళ్ళకి చెందిన నెక్కింటి వెంకటరాయుడు (బుజ్జి)ని పార్టీ అధిష్ఠానం నియమించింది. దీంతో శనివారం పెదపళ్ళ వైసిపి నాయకులు, కార్యకర్తలు బుజ్జి నివాసానికి చేరుకుని పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ నియామకం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

సత్వర సేవలు అందించడమే లోక్ అదాలత్ లక్ష్యం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కక్షిదారులకు సత్వర న్యాయ సేవలను అధించడమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కోర్టు నందు శనివారం జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్ లో 856 కేసులను పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. మొత్తం వెరసి రూ.77,32748 అపరాధ రుసుము వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో ఎజిపి కాశి సిద్ధార్థ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, అడ్వకేట్స్ గ్రంధి రామారావు, గుత్తుల శ్రీనివాస్, ఆర్.మనేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర రావు, జి.వెంకటేశ్వర రావు, పోలీస్ సిబ్బంది,కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 11 72 క్రిమినల్ కేసులు పరిష్కారం

రామచంద్రపురం: శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 1172 క్రిమినల్ కేసులు పరిష్కారమయ్యాయని మండల లోక్ అదాలత్ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. వాటితో పాటు, 28 సివిల్ కేసులు పరిష్కారమైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావు నాయక్, లోక్ అదాలత్ సభ్యులు పలివెల సత్యనారాయణ జుత్తుగ నాగేశ్వరరావు బొడ్డపాటి సురేష్ కుమార్, న్యాయవాదులు ఎస్‌బిఎస్.కుమారస్వామి , దోమలపాటి సత్యనారాయణ, సత్యవేణి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

18 నుంచి జాతీయ వినియోగదారుల వారోత్సవాలు

ప్రజాశక్తి - అమలాపురం

జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలు ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకూ నిర్వహిస్తారనిజిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాల్లో వ్యాసరచన, వక్త త్వ పోటీలు నిర్వ హించాలన్నారు. 2025 సంవత్సరానికి డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే ఇతివృత్తంతో వేడుకలను రాష్ట్ర విని యోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖనిర్వ హించాలని ఆదేశించిందన్నారు. న్యాయపాల న ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అంశం పై విద్యా ర్థులకు తెలుగు, ఆంగ్ల భాషల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు.

నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు చదువుతో పాటూ వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సర్.రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళ కళాశాల ప్రిన్సిపల్ గంధం శ్రీరామమూర్తి అన్నారు. కళాశాలలో శనివారం నాంది ఫౌండేషన్ నిర్వహించిన నైపుణ్య శిక్షణా కార్యక్రమంలో మెంటార్ మెంటే హిమ విద్యార్థినిలకు పలు అంశాలపై అవగహన కల్పించారు. ప్రతిభ కనపరచిన కేశన కుర్తి మెహర్ కల్పన, పందిరి సౌజన్యలను సత్క రించారు. విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందించారు.

ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

సత్యనారాయణపురంలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.స్వామి వారి జయంతి ఉత్సవాల ముగింపుసందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జనార్ధనస్వామి ఆలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయనికి శనివారం హైదరాబాద్, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి చెందిన యాత్రికులు అధిక సంఖ్యలో విచ్చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన వారిని ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఇ బి.నరేంద్ర కుమార్ ప్రత్యేక ఏర్పాట్లుచేశారు.

సర్పంచ్ సతీష్‌రావుకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

హసన్‌బాద సర్పంచ్, నాగిరెడ్డి సతీష్‌రావు కుటుంబ సభ్యులను సినీ నటి, ద్రాక్షారామ నాటక కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి సరోజ తదితరులు శనివారం పరామర్శిం చారు. సతీష్‌రావు తల్లి ఇటీవల మృతి చెందారు. జగన్నాయకుల పాలెం సర్పంచ్ అనిశెట్టి రామ కృష్ణ, పామర్తి నారాయణమూర్తి, ఎర్రంశెట్టి వీర వెంకట సత్యనారాయణ రామరాజు, పాతకోట శ్రీను,కొంకుదురు సత్తిరాజు, దొంతంశెట్టి ఒం ప్రకాష్, ఆర్ఎస్ఎస్ నాయకులు వీరభద్రరావు, హనుమంతరావు, చినబాబు, ఉపసర్పంచ్ నీలం భవానీ తదితరులు సర్పంచ్ సతీష్‌రావును పరామర్శించిన వారిలో ఉన్నారు.

ధర్మపాల్‌కు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్‌ను శనివారం సాకుర్రు గ్రామం ఆయన స్వగ హంలో పలువురు పరామర్శించారు. ఇటీవల ఆయనకు చేతికి గాయం అయిన కారణ ంగా వైజాగ్ కిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటు న్నారు. ధర్మపాల్‌ను పరామర్శించిన వారిలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చెరుకూరి సాయిరాం, బండారులంక టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పిచ్చిక శ్యామ్, బండారులంక టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ బి.రాజేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహనా ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట, కోట బజార్, డోర్ నెం.2-11-18 నివాసి అయిన ఇంజేటి దుర్గ నేను ముంబై నుండి సామర్లకోట వస్తుండగా రైలు ప్రయాణంలో నా పాస్‌పోర్టు పోయినది. నా పాస్‌పోర్టు నెంబర్: **ఎక్స్9994872** కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్కు తెలియజేయగలరని కోరుచున్నాను.

ఇంజేటి దుర్గ
C/o.జయరావు, డోర్ నెం.2-11-18,
కోట బజార్, సామర్లకోట-533440.
సామర్లకోట మండలం. కాకినాడ జిల్లా.
సెల్.7021626462

దస్తావేజు పడి పోయినది

పెద్దాపురం పట్టణం మంగళవారపు పేటకు చెందిన మహమ్మద్ ఇక్బాల్ ఖురేషీ తండ్రి మహమ్మద్ ముర్తుజా(లేటు) తెలియజేయునది ఏమనగా నాకు పెద్దాపురం ఆటోనగర్‌లో 15-1-18/ఎ నెంబరు గల పెంకు ఇల్లు కలదు. ఈ ఇంటికి సంబంధించిన దస్తావేజు నెంబరు 3575/2015 జిరాక్స్ నిమిత్తం ది.01-12-2025న పెద్దాపురం మెయిన్ రోడ్‌లో తీసుకుని వెడుతుండగా పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రంది అడ్రస్‌కు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మహమ్మద్ ఇక్బాల్ ఖురేషీ
S/o.మహమ్మద్ ముర్తుజా, డోర్‌నెం.15-9-8,
మంగళవారపు పేట పెద్దాపురం,
కాకినాడజిల్లా, సెల్.9908736502

వేలం ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం గౌరవ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో
E.P.No.62/2011 O.S.No.83/2005

Between :-
Kotak Mahindra Bank, Kakinada, rep.by. it'sManager ...DHR/వాది
Vs
పెనుమత్స జగ్గరాజు & వగైరాలు
JDR's/ప్రతివాదులు

పై నెంబరు డిక్రీ ప్రకారం వాది/ Dhr's కు సదరు పైన చెప్పిన Jdr's వల్ల రావలసిన డిక్రీ బాకీ మొత్తమును రాబట్టుకొను టకు రెస్పాండెడ్స్/Jdr's తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై శ్రీ కోర్టు వారి ఎదుట **ది.30-12-2025వ తేదీన ఉదయం10:30గంటల** లగాయతు వేలం వేయబడును. కావున ఆసక్తి గల పాటదారులు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి 1/4వ వంతు దరావత్తు సొమ్ముతో వేలం పాట పాడుకొనవచ్చును. వివరములకు Dhr/వాది గారి ప్లీడరును గాని శ్రీ కోర్టు వారి అమీనాని గానీ సంప్రదించి పాట షరతులను తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం

పూర్వపు తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం, పశు వుల్లంక గ్రామం తాలూకు జి పల్లం ఆర్ ఎస్ నెం.163/5 లో పురా ఎ 0.69సెంట్లు
DHR Value: రు.4,00,000/-
అమీనా విలువ:రు.13,80,000/-

కళా వెంకట్రావు
అమలాపురం DHR తరపుఅడ్వకేట్,అమలాపురం
12-12-2025 సెల్: 9440147955

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
C.R.L.M.P.No.987/2025
M.C.No.63/2021

Between:-
1. Somireddy @ Nakka Durga Devi, W/o.Rambabu, Hindu, Aged 22years, House Wife resident of Door No.68-23-2, Lalacheruvu, Rajahmundry, E.G.Dt.
2. Somireddy Aswin, S/o. Rambabu, Hindu, Aged 22years, House Wife, resident of Door No.68-23-2,Lalacheruve, Gandhi puram-4,Rajahmundry, E.G.Dt. ...Petitioners
And
Somireddy Rambabu, S/o. Ramana, Hindu, Aged 25years, Coolie, resident of Door No.2-178, Doragari Thota, Muramanda Village, Kadiyam Mandal, E.G.Dt.A.P ...Respondent

పై నంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 23-12-2025 సం။రం తేదీ ఉదయం 10.30ని။లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

పి.నందకిషోర్
రాజమండ్రి అడ్వకేట్
ది.13-12-2025 రాజమండ్రి

వేలం ప్రకటన
మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
Final Decree Petition No. 16/19
I.A. No. 835/2019
O.S. No. 799/2011

Between:
Yeluri Seetharama Swamy, S/o. late Sarveswara Rao, Rajamahendravaram. ***...Petitioner/ Plaintiff***
AND
Yeluri Veerabhadra Satyanarayana, S/o. late Sarveswara Rao, Rajamahendravaram, and 4 Others ***...Respondents/ Defendants***

యీ దిగువ షెడ్యూలు దాఖలా Final Decree Petition Schedule స్థిరాస్తి **దివి. 05-01-2026వ తేదీ ఉదయం గం။ 10.30** లగాయితు పై కోర్టులో శ్రీ కోర్టు వారిచే యిస్తిహారు షరతులకు లోబడి వేలం వేయబడును. వేలం పాట వివరములు మొదలగు సంజాయిషీ కావలసిన వారు పిటీషనరు/ వాది తరపు అడ్వకేటు గారి ఆఫీసు నందు తెలుసుకొనవచ్చును.

FINAL DECREE PETITION SCHEDULE

East Godavari District, Rajamahendravaram Municipal Corporation, Rajamahendravaram District Registry, Jupudivari Street, T.Nagar, building Door No. 7-21-7 bounded by:
EAST: Public Street. **SOUTH:** Lane. **WEST:** Building of Rayaprolu Ramana Murthy. **NORTH:** Property of Bandaru Bhagavathi.
Petitioner/ Plaintiff:
Value: Rs. 20,00,000/-
Respondents/Defendants Value: Not given
SRO Value: Rs. 52,49,494/-

సిహెచ్.ప్రభాకరరావు
రాజమహేంద్రవరం DHr తరపు అడ్వకేటు
13-12-2025 దానవాయిపేట,రాజమండ్రి

CHANGE OF NAME

I **RAVI JAYANTI KUMARI** W/o Ravi prasant kumar Resident of Door no 3-63, Antarvedipalem sakhinetipalli Village & Mandal, Dr B.R. Ambedkar konaseema District, A.P.Have changed my name from **NALLI JAYANTI KUMAR** (old name) to **RAVI JAYANTI KUMARI** (new name). Hence after all my documents (passport.....etc)and correspondence will continue with my new name **RAVI JAYANTI KUMARI.**

వేలం ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం గౌరవ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో
E.P.No.60/2011 O.S.No.81/2005

Between:-
Kotak Mahindra Bank, Kakinada, rep.by. it'sManager ...DHR/వాది
Vs
Jampana Suryanarayana Raju & వగైరాలు
JDR's/ప్రతివాదులు

పై నెంబరు డిక్రీ ప్రకారం వాది/ Dhr's కు సదరు పైన చెప్పిన Jdr's వల్ల రావలసిన డిక్రీ బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు రెస్పాండెడ్స్/Jdr's తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై శ్రీ కోర్టు వారి ఎదుట **ది.30-12-2025వ తేదీన ఉదయం10:30గంటల** లగాయతు వేలం వేయబడును. కావున ఆసక్తి గల పాటదారులు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి 1/4వ వంతు దరావత్తు సొమ్ముతో వేలం పాట పాడుకొనవచ్చును. వివరములకు Dhr/వాది గారి ప్లీడరును గాని శ్రీ కోర్టు వారి అమీనాని గానీ సంప్రదించి పాట షరతులను తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం

పూర్వపు తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం సబ్ రిజిస్ట్రీ, ఐ. పోలవరం మండలం, కొమరగిరి గ్రామం తాలూకు జిరాయితీ పల్లం
Item 2) R.S.No.167/6 పురా ఎ 0.84 సెంట్లు
Item 3) R.S.No.167/9 పురా ఎ 0.19 సెంట్లు
DHR Value 2 Items వెరసి రు.4,00,000/-
అమీనా విలువ:2 Items వెరసి రు.38,00,000/-

కళా వెంకట్రావు
అమలాపురం DHR తరపుఅడ్వకేట్,అమలాపురం
12-12-2025 సెల్: 9440147955

వేలం ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం గౌరవ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో
E.P.No.61/2011 O.S.No.82/2005

Between:-
Kotak Mahindra Bank, Kakinada, rep.by. it'sManager ...DHR/వాది
Vs
పెనుమత్స సత్యనారాయణ రాజు & వగైరాలు
JDR's/ప్రతివాదులు

పై నెంబరు డిక్రీ ప్రకారం వాది/ Dhr's కు సదరు పైన చెప్పిన Jdr's వల్ల రావలసిన డిక్రీ బాకీ మొత్తమును రాబట్టుకొను టకు రెస్పాండెడ్స్/Jdr's తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై శ్రీ కోర్టు వారి ఎదుట **ది.30-12-2025వ తేదీన ఉదయం10:30గంటల** లగాయతు వేలం వేయబడును. కావున ఆసక్తి గల పాటదారులు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి 1/4వ వంతు దరావత్తు సొమ్ముతో వేలం పాట పాడుకొనవచ్చును. వివరములకు Dhr/వాది గారి ప్లీడరును గాని శ్రీ కోర్టు వారి అమీనాని గానీ సంప్రదించి పాట షరతులను తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం

పూర్వపు తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం, పశు వుల్లంక గ్రామం తాలూకు జిరాయితీ పల్లం ఆర్ ఎస్ నెం.33/1A లో పురా ఎ1.90 సెంట్లు
DHR Value: రు.4,00,000/-
అమీనా విలువ:రు.38,00,000/-

కళా వెంకట్రావు
అమలాపురం DHR తరపుఅడ్వకేట్,అమలాపురం
12-12-2025 సెల్: 9440147955

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.14/2019 ఇన్ ఓ.ఎస్.నెం.56/2014
బిట్వీన్.

పెన్మత్స గోపాలకృష్ణంరాజు ...డి.హెచ్.ఆర్
మరియు
గొట్టుముక్కల వీరభద్రరాజు(డైడ్) మరియు3అదర్స్ ...జె.డి.ఆర్స్

2. గొట్టుముక్కల సూర్యభాస్కరం, భర్త: లేటు వీరభద్రరాజు,ఇం.నెం.3-147/1, చిలుకూరు, మొయినా బాద్ మండలం, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ప్రస్తుతం రెడ్డివారితోట టి.కొత్తపల్లి, ఐపోలవరం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
4. గొట్టుముక్కల మురళీ ప్రసాదరాజు,తండ్రి:లేటు వీరభద్రరాజు, రెడ్డివారితోట, టి.కొత్తపల్లి, ఐ. పోలవరం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...జె.డి.ఆర్స్2,4

ఈ నంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ప్రస్తుతం మీ ఇరువురి మరియు 3వ జె.డి.ఆర్ గొట్టుముక్కల రామ సుబ్రహ్మణ్య వర్మ గారి చేతుల్లో ఉన్న లేటు గొట్టుముక్కల వీరభద్రరాజు గారి ఎస్టేట్ అయిన ఇపి షెడ్యూలు ఆస్తిని వేలం వేయించమని దాఖలు చేసిన పై నంబరు ఇ.పి లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకోనందున కోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు ఆర్డరు వేసినారు. సదరు ఇపి వాయిదా **ది.23-12-2025** అయి ఉన్నది. కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట ఉదయం **గం.10.30లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు ఇ.పి మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

శ్రీ ఎన్.వి.కె.శర్మ
అడ్వకేట్, అమలాపురం
సెల్.9849142007, 9849276623

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No.12/2025

Between:-
చిట్లు సాయిబాబు ...వాది
మరియు
చిట్లు వెంకట నాగ వర ప్రసాద్ వగైరా ...ప్రతివాదులు

టు.
7వ మరియు 8వ ప్రతివాదులు
7. శ్రీమతి కామన సరిత, W/o. వీర వెంకట రామారావు, వయస్సు 47 సంవత్సరాలు, గృహిణి, D.No. 84-8-7, శ్రీ పద్మావతి నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
8. కామన వీర వెంకట రామారావు, S/o. సూర్య నారాయణ, వయస్సు 52 సంవత్సరాలు, ఉద్యోగి, D.No. 84-8-7, శ్రీ పద్మావతి నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా...

పై నెంబరు దావాలో O.S.12/2025 లో దావా సంగతులు తెలియజేయు నిమిత్తం 7వ మరియు 8వ ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు దావాసమనులు పంపినప్పటికీ సదరు 7వ మరియు 8వ ప్రతివాదులు బుద్ది పూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా O.S. 12/2025 లో దావా సంగతులు తెలియజేయవలసిన మరియు I.A. No. 1014/2025 in O.S. 12/2025 లో పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 7వ మరియు 8వ రెస్పాండెంట్స్ /ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికీ సదరు 7వ మరియు 8వ రెస్పాండెంట్స్/ప్రతివాదులు బుద్ది పూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా O.S.12/2025 లో దావా సంగతులు మరియు I.A.No.1014/2025 in O.S. 12/2025 పిటిషన్‌లో సంగతులు తెలియజేయడ మైనది. మీకు ఏవైనా అభ్యంతరములు వున్న యెడల ది. 22-12-2025 వ తేదిన ఉదయం 10-30నిలకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చు కోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
వాయిదా 22-12-2025

అత్కూరి సత్యనారాయణ
అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు
ది.08-12-2025 సెల్.9849847197

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No. 618/2025

Between:-
Kornani Manga ...Plaintiff
and
Kinthada Durga and another ...Defendants

To.
Defendant 1.
Kinthada Durga W/o.Srinu, aged 42years, R/o.D.No.2-168, S.C.Colony, Vakalapudi, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.23-12-2025సం။రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం။10.30 ని။లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

NAKKINA MALLIKARJUNA RAO
ADVOCATE, KAKINADA
Cell.9848913888

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No.181/2025

Between:-
కర్రి సత్యగురునారాయణరెడ్డి ...వాది
మరియు
మల్లిడి గంగాభవాని వగైరా ...ప్రతివాద్లు

టు.
డి5. తేతలి సరోజిని భర్త శ్రీ నాగిరెడ్డి, వయస్సు 55సం॥లు, డోర్‌నెం.69-31-19/3. ఆనాల ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్స్, ఆర్.టి.ఒ.ఆఫీసు రోడ్డ్, గాంధీపురం4,రాజమండ్రి.

పై నెంబరులో 5వ ప్రతివాది అయిన మీకోసం కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు జారీ చేసినప్పటికి అమలు కానందున పై నెంబరు దావా గ్రంధము ది.02-01-2026 వతేదీన వాయిదా అయివున్నందున ది.**02-01-2026**వ తేదిన పై కోర్టువారి ఎదుట ఉదయం **10.30ని॥లకు** స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయి ఆక్షేపణలున్నయెడల తెలియపర్చవలెను లేని ఎడల పరోక్షమందు తీర్మానించబడును.

S.V.V.సత్యనారాయణ రెడ్డి
అనపర్తి అడ్వకేట్&నోటరి
ది.13-12-2025 అనపర్తి,సెల్.9849621028

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 284/2024

Between :
శివ పార్వతి ట్రేడర్స్,
ప్రతినిధి దాని మేనేజింగ్ పార్టనర్ సోమసాని బాలకృష్ణ S/o. కొండలరావు, 31 సం॥లు, హిందూ, కేబుల్ వ్యాపారం, R/o. డో.నెం.4-69, చిన్న తాళ్లపొలం గ్రామం, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C. ...వాది
మరియు
పప్పొప్పుల సత్యకళ,
W/o. దుర్గాప్రసాద్ 42 సం॥లు, హిందూ, వ్యాపారం, R/o. డో.నెం.9-15/34, మార్కెట్ సెంటర్, వేళంగి గ్రామం, కరప మండలం, కాకినాడ జిల్లా, కాకినాడ J.C.J.C. ...ప్రతివాది

పై నెంబరు దావా నందు ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 23-12-2025** వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు దావా ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //

కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 13-12-2025

SUMMONS
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KAKINADA
A.S.No.182/2024

Between :
Paruchuri Krishnakanth
(Represented by his GPA Holder Paruchuri Venkateswar rao) ..Appellant
and
1) Thota Venkata Ramana Kumar
2) Seeni Hema ...Respondents
To,
Thota Venkata Ramana Kumar, S/o. Govinda Rao, aged 56 years, Business, R/o. Door No.10-5-54/2, Opp. Andhra Bank, Ramaraopeta, Kakinada, Kakinada District. **(Respondent No.1)**

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **19-01-2026** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of appeal notice, published as per the orders of the Hon'ble Court dated:09-12-2025.

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
O.S.No.56 / 2025

Between:
Talla Veera Venkata Satyanarayana ...Plaintiff
and
M/s. Krupay Trade Pipes Pvt. Ltd. and others ...Defendants

To: Defendants:
D1: Krupay Trade Pipes Pvt. Ltd., rep. by Managing Director, 3 Latif House, Ground Floor 250, Sant Tukaram Road, Carnac Bunder, Outside Masjid (East) Station, First Bridge, Mumbai - 400 009.
D2: Pradeep Rajnikant Shah, S/o. Rajnikant Manharlal Shah, Director M/s. Krupay Trade Pipes Pvt. Ltd., 3 Latif House, Ground Floor 250, Sant Tukaram Road, Carnac Bunder, Outside Masjid (East) Station, First Bridge, Mumbai - 400 009.
D3: Ramila Shah, W/o. Pradeep Rajnikant Shah, M/s. Krupay Trade Pipes Pvt. Ltd., 3 Latif House, Ground Floor 250, Sant Tukaram Road, Carnac Bunder, Outside Masjid (East) Station, First Bridge, Mumbai - 400 009.

పై నెంబరు దావాలో D1 to D3లకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు ప్రతివాదులకు Substitute Service Order నోటీసులు అమలు నిమిత్తం సదరు ప్రతివాదులకు ది.**22-12-2025** సం॥రం తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

G.S.ప్రభాకరరావు
G.V.లక్ష్మి, K.సాయిరామ కృష్ణ
అడ్వకేట్స్, డో.నెం.67-1-43/3, అశోక్ నగర్,
కాకినాడ, సెల్: 9441712729

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA.No.51/2024, IA.No.52/2024
IA.No.53/2024,AS.No.80/2018

Between:-
శ్రీ నక్కన సూర్యారావు ...పిటిషనరు
మరియు
ద్వారా సత్యనారాయణ(డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్స్

R6. శ్రీమతి వారణాశి వెంకట సూర్యప్రభ, W/o.శ్రీహరిబాబు, SBH కాలనీ, డోర్‌నెం. 16-2-751/48, హైదరాబాద్
R7. ద్వారా వెంకటరత్నం, S/o. (లేటు)సత్యనారాయణ,ప్లాట్‌నెం.204, వెంకటేశ్వరా కాలనీ, నెల్లూరు టౌన్ నెల్లూరుజిల్లా.
R8. ద్వారా శ్రీనివాస్ S/o. (లేటు)సత్యనారాయణ,డోర్‌నెం.5-72, వాడపల్లి విలేజ్ కొవ్వూరు మండలం కొవ్వూరు.
R11. నీలం లక్ష్మి నారాయణమ్మ, D/o.(లేటు) ద్వారా సత్యనారాయణ, 4-17/30, మిలటరీ కోలనీ, తాడేపల్లిగూడెం.

ఈ నెంబరు అప్పీలు గ్రంధంలో IA 51/2024, IA 53/2024, IA 53/2024, పిటిషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను, రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించినను మీరు తీసుకొనకుండా ఎవైడ్ చేయుచున్నందున మీరు **19-12-2025** వ తేదీన ఉదయం **10.30 ని॥లకు** శ్రీకోర్టువారి ఎదుట హాజరు అయి లేనియెడల మీ తరుపున అడ్వకేట్ గారి ద్వారాను మీ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడును.

G.S.S.Muralimohan
G.Alivelu
కొవ్వూరు అడ్వకేట్స్
9-12-2025 రాజమండ్రి